క్లుప్తంగా

ప్రతి కార్యకర్తకు అండగా బీఆర్ఎస్



మరికల్: బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని పస్పుల కు చెందిన ముష్టి శివయ్య గతేడాది పాముకాటుతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు క్రియాశీలక సభ్యత్వం నమోదు సందర్భంగా రూ.2 లక్షల బీమా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, తిమ్మయ్యగౌడ్, నరసింహులుగౌడ్, బాలరాజ్‌గౌడ్, రాజుగౌడ్, తిరుమలయ్య, సతీష్, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

బాలుర పాఠశాల సందర్శన



మరికల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా తీలేర్, పూసల్‌పహాడ్ గ్రామాల విద్యార్థులు సందర్శించారు. జీహెచ్ఎం నాగరత్నమ్మ విద్యార్థులకు డిజిటల్ తరగతులు, కంప్యూటర్ ల్యాబ్, రోబోటిక్స్ ల్యాబ్ గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాసులు, అజీం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాలల వార్షికోత్సవం



ఊట్కూరు: మండలంలోని ఎడివెల్లి, తిప్రాస్‌పల్లి యూపీఎస్ పాఠశాలలో మంగళవారం ఘనంగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రగతిని ప్రధానోపాధ్యాయులు చదివి వినిపించారు. బాలబాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాణిక్‌ప్రభు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ గాండ్ల మల్లేష్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి



మద్దూరు: మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మంగళవారం వారి సమస్యలు పరిష్కరించాలంటూ ప్రగతిశీల మిషన్ భగీరథ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. నైపుణ్యం ఉన్నవారికి రూ.22,750, తక్కువ నైపుణ్యం ఉన్న వారికి రూ.19,500, నైపుణ్యం లేని వారికి రూ.15,600 చెల్లించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ అమలు చేయడంతో పాటు వారాంతపు సెలవులు, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు బాలప్ప, నరేష్, రమేష్, మల్లేష్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



ఊట్కూరు: చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఛీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ లక్ష్మీపతిగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దజట్రం, అవుసలోనిపల్లి గ్రామాల్లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, రైతు చట్టాలు, పోక్సో తదితర చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తిరుపతయ్య, నాగేశ్వరి, అంజమ్మ, చెన్నప్ప, కుర్మయ్య, శ్రావణ్‌కుమార్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరిసిన గ్రామీణ కుసుమాలు


అక్షయ 469 (ఎంపీసీ)


శ్రీజ 970 (ఎంపీహెచ్‌డబ్ల్యూ)


కీర్తన 963 (బైపీసీ)


అశోక్ 959 (బైపీసీ)


జ్యోతి-964 (బైపీసీ)


నందిని 942 (ఎంపీసీ)


శిరీష 964 (ఎంపీసీ)

సాక్షి నెట్‌వర్క్: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీలు, మోడల్ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించిన గ్రామీణ విద్యార్థులు సత్తా చాటారు.

- ధన్వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం బైపీసీ విద్యార్థి భాగ్యలక్ష్మి 932, మహేష్ హెచ్ఈసీలో 928, మొదటి సంవత్సరం ఎంపీసీలో భవ్యశ్రీ 422 సాధించింది. తెలంగాణ మోడల్ పాఠశాలలో మొదటి సంత్సరంలో 62శాతం, రెండో సంవత్సరంలో 82 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో మొదటి సంవత్సరంలో 54 శాతం, రెండో సంవత్సరంలో 97 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.
- మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీ సీ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మంగమ్మ 900 మార్కులు, సి. మోనికా 866, కృష్ణవేణి 852 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో బైపీసీలో బి. అనుషా 404, మోనికా 401 మార్కులు సాధించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తెలిపారు.
- మాగనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీ య సంవత్సరం సీఈసీలో సానియా 955 మార్కు లు, బైపీసీలో రాజీయబేగం 963 మార్కులు, మొదటి సంవత్సరం బైపీసీలో కే. మహేశ్వరి 411 మార్కులు, సీఈసీలో 432 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు.
- మక్తల్ మండలంలోని సంగంబండ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో శ్వేత 457, స్వాతి 455, మౌనిక 453, హారిక 450, మహేశ్వరి 448, ద్వితీయ సంవత్సరంలో అనూష 936 సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరంలో బైపీసీలో జ్యోతి 964 మార్కులు, అశోక్ 959 మార్కులు సాధించారు. జిల్లా టాపర్‌గా త్రివేణి ఎంపీసీ రెండో సంవత్సరంలో 993 మార్కులు సాధించింది.

కృష్ణా మండలంలోని హిందుపూర్ కేజీబీవీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో కీర్తన 963 మార్కులు, ఎంపీసీలో నిఖిత 933 మార్కులు సాధించినట్లు ఎస్ఓ శాలిని తెలిపారు.

- నారాయణపేట మండలంలోని దామరగిద్ద మండలానికి చెందిన అక్షయ ఎంపీసీలో 469 మార్కులు సాధించింది.
- నర్వ కేజీబీవీలో సీఈసీ మొదటి సంవత్సరంలో పూజ 468, శిరీష 466, ఎంపీహెచ్‌డబ్ల్యూలో భారతమ్మ 493, శ్వేత 490, సీఈసీ రెండో సంవత్సరంలో అశ్విని 962, అక్షయ 947, ఎంపీహెచ్‌డబ్ల్యూ రెండో సంవత్సరంలో శ్రీజ 970, మేఘన 947 మార్కులు సాధించారు.

భూమిని కాపాడుకోవడం అందరి బాధ్యత

మద్దూరు: భూమిని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సవిత అన్నారు. ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాస పోటీలతో పాటు, స్లోగన్స్ రాయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు, సూర్యప్రకాష్, స్వప్న, నాగేందర్, వసంత్ తదిరతులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ధరిత్రీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు గణేష్‌సింగ్ చెట్ల ఆవశ్యకత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు వాడకం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, తిరుమలరావు, రాజన్న, అర్జున్, ఆనందమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.


గుడెబల్లూర్ ఉన్నత పాఠశాలలో జియో ట్యాగింగ్ చేస్తున్న ఉపాధ్యాయులు

కోస్గి రూరల్: మనిషి భూమికి ప్రధాన శత్రువుగా మారాడని యంగ్ ఎర్త్ లీడర్స్ సమన్వయకర్త వార్ల మల్లేషం, వీరమల్లేష్ అన్నారు. మండల పరిధిలోని మీర్జపూర్ ఉన్నత పాఠశాల, నాచారం ప్రాథమికోన్నత పాఠశాల భూమి సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన చేపట్టారు. కార్యక్రమంలో వెంకట్రామిరెడ్డి ,సిద్రాములు, త్రిగుణ, భీమయ్య పాల్గొన్నారు.

ఉన్నత స్థాయిలో స్థిరపడాలి



ధన్వాడ: ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తెలంగాణ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఉమ్మాఆశ్ర అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థుల తల్లితండ్రులకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ గాయత్రి, ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

భూ భారతి రెవెన్యూ సదస్సులు



మద్దూరు: మండలంలోని రెనివట్ల, చెన్వార్ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకొచ్చిన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులు మంగళవారం అధికారులు నిర్వహించారు. రెనివట్లలో తహసీల్దార్లు శ్రీనివాస్, మహేష్‌గౌడ్, అనిల్‌కుమార్ రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. 278 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. చెన్వార్‌లో డిప్యూటీ తహసీల్దార్ వాసుదేవ రావ్ బృందం దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సౌకర్యాలు కల్పించాలి



మద్దూరు: వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా వ్యవసాయాధికారి జాన్ సుధాకర్ నిర్వాహకులు సూచించారు మంగళవారం మద్దూరు మండలంలోని దోరేపల్లి, పల్లెగడ్డతండా, మద్దూరులో వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. వరి ధాన్యం విక్రయించడానికి వచ్చే రైతులు మట్టిపెళ్లలు లేకుండా, తేమశాతం 17 ఉండేలా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రామకృష్ణ, ఏఈఓలు శ్రావణ్‌కుమార్, శ్వేత పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట ఎడ్యుకేషన్: మండల, జిల్లా స్థాయి రిసోర్స్‌పర్సన్లుగా పనిచేయుటకు ఆసక్తి గల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ గోవిందరాజులు తెలిపారు. ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు దరఖాస్తు పత్రాలను డీఈ ఓ కార్యాలయంలో అందించాలని తెలిపారు. జిల్లాలో గుణాత్మక విద్య అమలు చేయుటకు, ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్లు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ, డెమో ద్వారా ఎంపిక చేసి 28వ తేదీ లోగా జాబితాను ఎస్సీఆర్టీకు పంపిస్తామని, ఆసక్తి కలిగిన తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, సమాచారం కోసం డీఈఓ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

బాధితులకు నష్టపరిహారం అందించాలి

కోస్గి రూరల్: రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా ఇళ్లు కోల్పోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారం అందిచాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన చేపట్టారు. బాధితులకు నష్టపరిహారం అందించకుండా అధికారులు, నాయకులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకట్‌నర్సింలు, సాయిలు, రమేష్, అనిల్ పాల్గొన్నారు.

రేపు విద్యా శంకరభారతి మహాస్వామి రాక

జడ్చర్ల టౌన్: జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతి విద్యాశంకర భారతి మహాస్వామి గురువారం జడ్చర్లకు రానున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు బి.శివకుమార్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో స్వామి రాక వివరాలు వెల్లడించారు. పట్టణంలోని చంద్రగార్డెన్‌లో సాయంత్రం 6గంటలకు నిర్వహించే సభకు ఆయన రానున్నారని, స్వామి అందించే అనుగ్రహభాషణం వినేందుకు భక్తులు, పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మాగనూర్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కర్నె స్వామి అన్నారు. మంగళవారం ఉమ్మడి మాగనూర్, కృష్ణ మండలాల బీజేపీ నాయకులు మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు.కార్యక్రమంలో నాయకులు అమర్‌దీక్షిత్, సోమశేఖర్‌గౌడ్, వాకిటి మల్లేష్, జయనంద్‌రెడ్డి, నారాయణ, అశోక్‌గౌడ్, దండు రాఘవేంద్ర, మాజీ సర్పంచ్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కర్నె స్వామి

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



నారాయణపేట: హోంగార్డులు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో తమ కేటాయించిన పోలీస్ స్టేషన్‌లో బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. మంగళవారం ఉమ్మడి జిల్లా నుంచి నారాయణపేట జిల్లాకు బదిలీపై వచ్చిన 61 మంది హోంగార్డ్స్‌తో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ సమావేశమయ్యారు. స్టేషన్‌లో తమకు అప్పగించిన విధులు క్రమశిక్షణతోపాటు బాధ్యతగా నిర్వర్తించాలని, ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న స్వయంగా తనను ఆఫీసులో సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని, పోలీస్ శాఖలో ఒకరు తప్పు చేస్తే అది అందరికీ వర్తిస్తుందన్నారు. హోంగార్డ్స్‌ను ఎంప్టీ సెక్షన్, జనరల్ డ్యూటీ, బ్లూ కోట్స్, ట్రాఫిక్, టప్పల్ డ్యూటీ, వంటి విభాగాల్లో నియమించడం జరిగిందని, వారు తమ కేటాయించిన విభాగాల్లో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, సిఐ నరసింహ,ఆర్ఎస్‌ఐలు శివ శంకర్, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

వేధింపులపై మహిళా ఉద్యోగి ఫిర్యాదు

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని పురపాలిక కార్యాలయంలో పనిచేసే తనపై మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్ తరచూ అటెండెన్స్, ఇతర సందర్భాల్లో వ్యక్తిగతంలో వేధింపులకు గురిచేస్తున్నాడని కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు ఓ మహిళా ఉద్యోగి ఫిర్యాదు చేసింది. మంగళవారం మహిళా సంఘాలతో కలిసి సదరు ఉద్యోగి ఫిర్యాదు అందజేసింది. గత వారం రోజుల క్రితం తనతో ఓ విషయమై గొడవకు దిగాడని, కమిషనర్ కలగజేసుకొని సర్దిచెప్పినా అతనిలో మార్పు రావడం లేదని పేర్కొంది. మంగళవారం మరోసారి వాగ్వాదానికి దిగడంతోపాటు దుర్భాషలాడాడని, అతడిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

అంబేడ్కర్ జాతరను జయప్రదం చేయండి

దేవరకద్ర: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 26న జరిగే అంబేడ్కర్ జాతరను జయప్రదం చే యాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దొబ్బలి ఆంజనేయులు కోరారు. మంగళవారం దేవరకద్ర అంబేడ్కర్ భవన్ వద్ద జాతర కరపత్రాలను విడుదల చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బహుజనులు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేడ్కర్ జాతర కమిటీ సభ్యులు సత్యనారాయణసాగర్, రాజు, చంద్రశేఖర్, బాలు, కుర్మన్న, నాగరాజు, సురేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార లోపాలను అరికట్టాలి

మహబూబ్‌నగర్ రూరల్: పోషకాహార లోపాలను అరికట్టాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారి జరీనాబేగం సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జెడ్పీ సమావేశ మందిరంలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోషకాహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను డీడబ్ల్యూఓ, ఇతర అధికారులు పరిశీలించారు. అనంతరం డీడబ్ల్యూఓ మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలలకు పోషణ లోపం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, ఆయా ప్రాజెక్టుల సీడీపీఓలు రాధిక, శైలాశ్రీ, కమల, ఏసీడీపీఓ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రత పోలీసుల బాధ్యత

మక్తల్: ప్రజల భద్రత పోలీసుల బాధ్యతని నారాయణపేట డీఎస్పీ లింగయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని అజాద్‌నగర్, రెడ్డినగర్, బురాన్‌గడ్డి కాలనీల్లో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. వాహనాలు తనిఖీ చేసి ధ్రువపత్రాలను పరిశీలించారు. సుమారు 350 ఇళ్లలో సోదాలు చేశారు. సీజ్ చేసిన వాహనాలను ధ్రువపత్రాలు చూయించి తీసుకెళ్లాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో మక్తల్ సీఐ రాంలాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మీరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


కార్డన్ సెర్చ్‌లో పోలీసులు

ఇలా ప్రారంభించారు.. అలా మూసేశారు

- 24 గంటల్లో కొనుగోలు కేంద్రం బంద్
- ఆందోళనలో రైతులు

మక్తల్: మండలంలోని ముస్టిపల్లి గ్రామంలో గ్రామంలో ఏపీఎం వనజ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం సోమవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభించారు. మంగళవారం తెల్లవారే సరికి కొనుగోలు కేంద్రం ముస్టిపల్లిలో కాదు సత్యవార్ గ్రామంలో ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో కేంద్రంలోని గన్నీ బ్యాగులు తీసుకెళ్తుండగా రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో వరి పంట అధికంగా పండిస్తున్నారని గ్రామంలోనే కొనుగోలు కేంద్రం ఉంచాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఏర్పాటు చేయడంలో రాజకీయం ఏంటని మండిపడుతున్నారు. ఈ విషయమై ఏపీఎం వనజను వివరణను కోరగా గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసింది వాస్తవమే అని సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి సత్యవార్‌లో నూతనంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు.


ముస్టిపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం(ఫైల్)

కార్మిక సమావేశాలు జయప్రదం చేయాలి

మరికల్: మండల కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వ్యవసాయ కార్మిక సమావేశాలు జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు గోపాల్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎలిగండ్ల, తీలేర్, రాకొండ, పస్పుల, జిన్నారం, మాధవరం గ్రామాల్లో కరపత్రాలు, వాల్‌పోస్టర్లు కూలీలచే విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు బడ్జెట్ కేటాయించడంలో తీవ్ర అన్యాయం చేసిందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పనులకు రూ.2 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా కేవలం రూ. 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల సాధన కోసం ఏప్రిల్ 26, 27న మరికల్‌లో జరిగే రాష్ట్రస్థాయి సమావేశాలు జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంజనేయులు, గోవింద్‌రాజు, నరహరి, పవన్, భీమ్‌రాజ్, మల్లయ్య, లక్ష్మమ్మ, రాజమల్లేష్ పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

తడిసిన ధాన్యం కొనుగోలుకు కృషి

నారాయణపేట: జిల్లా కేంద్రంలో సోమవారం అకాల వర్షానికి వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని మంగళవారం మార్కెట్ చైర్మన్ శివారెడ్డి సందర్శించి పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలుచేసే విధంగా తమ వంతు కృషి చేస్తామని రైతులకు చైర్మన్ భరోసానిచ్చారు. సుమారు 300 బస్తాల ధాన్యం తడిసిందని ప్రాథమిక అంచనా వేశారు. కొట్టుకుపోయిన ధాన్యాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందిస్తామని తెలిపారు. మంగళవారం వచ్చిన ధాన్యం రేపు తుకాలు వేస్తారని, బుధవారం అమ్మకానికి ఎవరూ ధాన్యాన్ని తీసుకురావద్దని తెలిపారు. ఇలాంటి అకాల వర్షాల నుంచి రైతులను కాపాడడానికి సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి సహకారంతో రూ.3కోట్లతో కవర్ షెడ్ త్వరలోనే నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. చైర్మన్‌తో పాటు మార్కెట్ డైరెక్టర్ శరణప్పా, సెక్రటరీ భారతీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజి రెడ్డి తదితరులు ఉన్నారు.


మార్కెట్‌యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మార్కెట్ చైర్మన్ శివారెడ్డి

హజ్‌యాత్రికులకు వ్యాక్సినేషన్ క్యాంప్

స్టేషన్ మహబూబ్‌నగర్: ఈ ఏడాది పవిత్రహజ్‌కు వెళ్తున్న జిల్లా యాత్రికులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని జేజేఆర్ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో వ్యాక్సినేషన్ క్యాంప్ నిర్వహించారు. 204 మంది యాత్రికులకు వ్యాక్సినేషన్ అందజేశారు. జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు మహమూద్‌అలీ మాట్లాడుతూ ఈ ఏడాది సొసైటీ ఆధ్వర్యంలో హజ్‌యాత్రికులకు యాత్రపై సంపూర్ణ అవగాహన కోసం శిక్షణా శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ పద్మజా, డాక్టర్ రఫిక్, డాక్టర్ అబ్దుల్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ గౌతమి, డాక్టర్ అబ్దుల్ సమీ, డాక్టర్ ముబషిర్ హుస్సేన్, డాక్టర్ మహ్మద్ నవాజ్, డాక్టర్ అయేషా తంజిలా, డాక్టర్ అజ్గిరి సుల్తానా, డాక్టర్ ఎండీ.ఆరిఫ్‌తో పాటు జిల్లా హజ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎండీ మేరాజుద్దీన్, రవూఫ్ పాష, సత్తార్, మహ్మద్ రఫిక్, ఖాజా నిజాముద్దీన్, మహ్మద్ ఫైజొద్దీన్, సయ్యద్ నిజాముద్దీన్, అహ్మద్ పటేల్, రజాక్, నుస్రత్, ఎండీ ఇలియాజ్, ఎండీ మూసా, సిరాజుద్దీన్, రఫిక్ ఉర్ రహెమాన్, ఎండీ అర్షద్ అలీపాల్గొన్నారు.

పేద మైనార్టీల మేలు కోసమే వక్ఫ్‌బోర్డు సవరణ

పాలమూరు: పేద మైనార్టీ వర్గాలకు మేలు జరిగేందుకే వక్ఫ్ బోర్డు సవరణ చేయడం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర సంయుక్త కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్టాల ప్రకారం రూపొందించిన ధార్మిక సంస్థ అని, ఇస్లామిక్ చట్టం 1995 ప్రకారం భారతదేశం దీనిని నిర్వహిస్తోందన్నారు. ఈ చట్ట ప్రకారం పవిత్రమైన, మతపరమైన లేదా సేవా కారణాల రీత్యా అందే అన్ని విరాళాలను కవర్ చేస్తోందన్నారు. కొందరు మత పెద్దలు రాజకీయ నేతలతో కుమ్మక్కై వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టి సామాన్య మైనార్టీలకు కనీస అవసరాలకు లేకుండా చేశారని తెలిపారు. ఇప్పటికే 31శాతం మైనార్టీలు దరిద్రరేఖకు దిగువన జీవనం సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నేతల ప్రద్మజా రెడ్డి, పడకుల బాలరాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

వరిధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం


వెంకట్‌రెడ్డిపల్లి కొనుగోలు కేంద్రంలో వరిధాన్యం పరిశీలిస్తున్న ఎంపీ, నాయకులు

మహమ్మదాబాద్: వరిధాన్యం కొనుగోళ్ల సేకరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని చేవెళ్ల ఎంపీ కొండావిశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం వడగళ్ల వర్షానికి ధాన్యం తడిసి రైతులు అవస్థలు పడుతుండటంతో ఎంపీ మంగళవారం బీజేపీ నాయకులతో కలిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు పడుతున్న అవస్థలను స్వయంగా అడగి తెలుసుకున్నారు. తేమశాతం వచ్చినా ఎందుకు కొనుగోలు చేయలేదని సంబంధిత అధికారులను అడిగారు. తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిట్ట పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లు తిరుపతిరెడ్డి, కుర్వకృష్ణ, జిల్లా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మూసన ర్సింహులు పాల్గొన్నారు.